విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 19, సెప్టెంబర్ 2025

# కేంద్ర ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టాలి

**సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి**

**విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తరహాలో జనగణనలో కులగణన చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి డిమాండ్ చేశారు. గురువారం నీలం రాజశేఖరరెడ్డి భవనంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తరహాలో జనగణనలో కులగణన చేపట్టాలని అందుకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ఒత్తిడి పెంచాలని సిపిఐ కోరుతుందన్నారు. అవసరమైతే కలిసివచ్చే రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో ఈ నెల 27న జిల్లా స్థాయిలో ఎన్ జి హెూంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రజాఉద్యమాన్ని చేపడతామని నారాయణస్వామి పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు,ప్రజా సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు హాజరై కులగణన సాధించే వరకు ఉద్యమాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి అందరూ హాజరై సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా అర్డీటీ సంస్థకు కేంద్రం ఎఫ్ సి ఆర్ఏను తక్షణమే పునరుద్దరించాలని నారాయణస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ కార్యవర్గ సమావేశంలో సిపిఐ జిల్లాదర్శి కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, శ్రీరాములు, గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణయ్య,రాజేష్ గౌడ్,జె. మల్లికార్జున, సంతోష్ కుమార్,కుళ్ళాయిస్వామి, చిన్నప్ప యాదవ్, పెద్దయ్య,పార్వతీ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# అనంత వ్యాఖ్యలపై మండిపడ్డ జేసీ

**విశాలాంధ్ర-తాడిపత్రి:** వైఎస్ఆర్సీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. గురువారం పట్టణంలోని సంజీవ నగర్లో ఉన్న జెసి నివాసంలో మీడియా సమావేశంలో జెసి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దారెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లి తాడిపత్రికి తాను వెళ్లడానికి తనకు రక్షణ కల్పించాలని, పోలీస్ రక్షణకు తాను డబ్బు చెల్లిస్తానని సుప్రీంకోర్టు ద్వారా అనుమతులు తెచ్చుకున్నారు. అదే పరిధిలో పెద్దారెడ్డి తాడిపత్రికి తన ఇంటికి వచ్చారు. కానీ తాము కానీ తమ కరకర్తలు గాని ఎలాంటి అభ్యంతరం, గొడవలు కానీ చేయలేదు. పెద్దారెడ్డి తాడిపత్రికి వచ్చి తన నివాసంలో ఉంటున్నాడే కానీ తనకు రక్షణ కల్పిస్తున్న పోలీస్ శాఖకు డబ్బులు చెల్లిస్తానని డబ్బులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా ఉన్నాడు. రక్షణ శాఖకు డబ్బులు చెల్లించలేదని అడుగుతే ఇది తప్పు, రౌడీయిజం అని తనపై వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని అనంత వెంకట్రామిరెడ్డి పై మండిపడ్డారు. ఏదేమైనప్పటికీ వైసిపి నాయకులు కోర్టు ఆదేశాలను తిరస్కరించి తమపై అబండాలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు తప్పులు చేసి తాము తప్పు చేశామని ఎత్తిచూపడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని హితవు పలికారు.

# బెల్ట్ షాపులను అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం

**మద్యానికి బానిస అవుతున్న యువత**

**శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**

**విశాలాంధ్ర-ఉరవకొండ:** రాష్ట్రంలో మద్యం బెల్ట్ షాపులను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విచ్చలివిడి బెల్ట్ షాపుల వల్ల మద్యానికి యువత బానిస అవుతుందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి గురువారం శాసన మండలిలో ప్రభుత్వాన్ని నిలదీశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్యం బెల్ట్ షాపులు ఉండవని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన వెంటనే 43 వేల బెల్ట్ షాపులను నిర్వహిస్తుందని ప్రతి గ్రామంలో కూడా 8నుంచి 15వరకు అక్రమంగా మద్యం బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. గుడి, బడి ఇళ్ల మధ్య ఎక్కడపడితే అక్కడ బెల్ట్ షాపులును నిర్వహిస్తున్నారు అన్నారు. విచ్చలి విడిగా మద్యం అందుబాటులో ఉండటం వల్ల అతి చిన్న వయసు యువకులు కూడా మద్యానికి బానిసై అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపించారు. అనంతపురం జిల్లాలో రాజన్న అనే వ్యక్తి మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడని అలాగే జిల్లాకు చెందిన భాష అనే మరో వ్యక్తి అతిగా మద్యాన్ని సేవించి మృతి చెందాడని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వీరి కుటుంబాలకి ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. బెల్ట్ షాపులలో కల్తీ మద్యాన్ని కూడా విక్రయిస్తున్నారని దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం బెల్ట్ షాపులను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు.

## మరో రెండు మద్యం బార్లు లాటరీ

**విశాలాంధ్ర-అనంతపురం టౌన్:** నూతన బార్ పాలసీలో భాగంగా రెండవ దఫా రీ నోటిఫికేషన్ మేరకు 9బార్లకు నోటిఫికేషన్ ఇవ్వగా రెండు బార్లకు సంబంధించి మాత్రమే దరఖాస్తులు రావడం జరిగింది. సదరు కళ్యాణదుర్గం, గుత్తిలో రెండు బార్లకు అభ్యర్థి ఎంపికకు లాటరీ పద్ధతిలో జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ అనంతపురము కార్యాలయంలో గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆధ్వర్యంలో పారదర్శకంగా దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లాటరీ పద్ధతిలో ఎంపికైన వారికి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామమోహన్ రెడ్డి,సిబ్బంది, లాటరీ దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార మాసోత్సవాలు..

**విశాలాంధ్ర - నార్పల :** మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట, చైతన్య కాలనీ అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు సూపర్వైజర్ డివి.నారాయణమ్మ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ పిల్లలకు ఉబకాయం పిల్లల వయసుకు ఎత్తుకు తగిన బరువు కంటే ఎక్కువగా ఉంటే ఉబకాయం వస్తుందని ఎక్కువగా జంక్ ఫుడ్స్ స్వీట్స్ తినడం సాఫ్ట్ డ్రింక్స్ తాగడం శారీరక శ్రమ లేకపోవడం టీవీ మొబైల్ ఎక్కువగా చూడడం వలన వస్తుందని తెలిపారు. ఉబకాయం రాకుండా ఉండడానికి మంచి ఆహారపు అలవాట్లు కూరగాయలు తీసుకోవాలి. వైద్య సిబ్బంది సచివాలయం 3ఎం.నాగేశ్వరి, ఆశా వర్కర్ మంజుల వెంకటలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు కె.నాగమణి,డి.శ్రీదేవి,జరీనా బేగం, పాల్గొన్నారు.

## తాడిపత్రిలో దౌర్జన్యం చేసే జేసీ ప్రభాకర్ రెడ్డిని ఎందుకు అడ్డుకోరు

**విశాలాంధ్ర-అనంతపురం టౌన్:** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి అనుమతించ కుండ ప్రతి సారి అడ్డంకులు సృష్టించడం సరికాదని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాడిపత్రిలో శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని అయితే పోలీసులు అందుకు బిన్నంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యన్ని పాటించక పోవడం జరుగుతుందని వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రిలో ప్రభుత్వానికి సమాంతరంగా మరో వ్యవస్థ పనిచేస్తోంది. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. కలెక్టర్లు, ఎస్పీలతో ఇటీవల సమీక్షలు చేసిన చంద్రబాబు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు. మరి తాడిపత్రిలో ఏం జరుగుతోందో చంద్రబాబుకు తెలియదా అని వెంకట్రామిరెడ్డి ప్రశ్నించారు. తాడిపత్రిలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి చేయండి

**విశాలాంధ్ర-గుంతకల్లు:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని గుంతకల్ ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక గుంతకల్ ఆర్టిసి డిపో, గుత్తి డిపో పర్యవేక్షణ చేయడానికి ఎండి ద్వారకా తిరుమల రావు రావడం జరిగింది. గుంతకల్ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుత్తి ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి రూ.నాలుగు కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్టీసీ బస్టాండ్ మరియు డిపో సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు దొంగ బీజేపీ ..

**విశాలాంధ్ర-రాప్తాడు:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల ఓట్లను దొంగచాటుగా తీసివేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందని ఓటు దొంగ బిజెపి తక్షణమే గద్దె దిగాలని అనంతపురం అర్బన్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఎస్.దాదాగాంధీ డిమాండ్ చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు గురువారం అనంతపురం నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ వద్ద ఓట్ చోర్ గద్దె దిగు ఓట్ చోర్ గద్ది చోడే అనే నినాదంతో బీజేపీ రాజ్యాంగవ్యతిరేక అధికారం" ఓటు దొంగ గద్దె దిగు" కార్యక్రమానికి మద్దతుగా సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కాపు గాజుల వాసు, జిల్లా మైనారిటీ అధ్యక్ష లు హనిగి శర్మాస్ వలి, నవాబ్ జాకీర్ హుస్సేన్, స్టేట్ మైనార్టీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రెటరీ షేక్ మహమ్మద్ యూసుఫ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

▶▶నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

▶▶ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు

**విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం :** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఉన్నత విద్యను పేద విద్యార్థులకు దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన బోధన పోస్టులు భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. గురువారం అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నందు విలేకరుల సమావేశంలో వలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తామని బాహాటంగా గొప్పలు చెప్పడం జరిగింది. అందలం ఎక్కిన అనంతరము విద్యార్థుల సమస్యలను ఏ మాత్రము పుట్టించు కాలేదని వలరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. జగన్ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని మా కూటమి అలా కాదని జగన్ అయాంలోని బకాయిలను రెండు నెలల లోపే విద్యార్థులకు ఖాతాలలో జమ చేస్తామని హామీ ఇచ్చిన విద్యా శాఖ మంత్రి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్న నేటికీ జమ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. అదేవిధంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న బోధన, బోధ నేతర పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.విద్యా రంగంలో నెలకొన్నటువంటి సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వలరాజు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు మైనుద్దీన్, రమణయ్య, యూనివర్సిటీ నాయకులు సాయి, మహేష్, శీను, నాయక్, జగదీష్, మహేష్, బాబు, ఆనంద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జీఓ188 అమలుతోనే గ్రామాభివృద్ధి

**విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం :** అనంతపురం నగరంలోని మాసినేని గ్రాండ్ లో జీఓ188 అమలు, ఉమ్మడి వనరుల పరిరక్షణలో గ్రామ పంచాయితీల పాత్రను బలోపేతం చేయడంపై సమాలోచన కార్యక్రమాన్ని గురువారం నుండి రెండు రోజుల పాటు అనంతపురంలో పంచాయితీ డిపార్ట్మెంట్, ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థలు సంయుక్తంగా ఈ వర్క్ షాపును నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా పంచాయితీ అధికారి టి.నాగరాజు నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఉమ్మడి ఆస్తుల పరిరక్షణకు ఉన్న సానుకూల అవకాశాలు, ఎదురౌతున్న సవాళ్ళుపై వివరించారు. రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన స్థానిక స్వపరిపాలనా సంస్థలుగా గ్రామ పంచాయితీలు తమ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేసి, అమలుకు పూర్తి భాధ్యత తీసుకోవాలని డిపిఓ పిలుపునిచ్చారు. పల్లెప్రజల జీవనోపాధులైన వ్యవసాయం, పశుపోషణ, స్థానిక ఉపాధికి, ఉమ్మడి వనరులు ఎంతో దోహదం చేస్తాయని, గ్రామపంచాయితీలు వాటి పరిరక్షణ భాధ్యతలు స్థానిక ప్రజల భాగస్వామ్యంతో నిర్వర్తించాలని కోరారు. అదేవిధంగా 2011 సవంత్సరమలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు జిఓ నెం. 188 ప్రకారం, 3 రకాల ఉమ్మడి ఆస్తులను నిర్వర్తించాలన్నారు.ఇంకా అనేక అంశాల పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి డిప్యూటీ ఎంపిడిఓలు, గ్రామ పంచాయితీల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, అలాగే ఫీజు సంస్థ ప్రతినిధులు భక్తర్ వలె, సదాశివ, స్నేహేష్, ధనశేకరన్, తులసి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ రైతు ఆత్మహత్యాయత్నం

**తహసిల్దార్ భాస్కర్ హామీతో విరమణ**

**విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ :** కళ్యాణ దుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామానికి చెందిన గొల్ల బొమ్మయ్య, కూతురు చిన్నారిలతో కలిసి ఆత్మహత్యా యత్నానికి గురువారం ప్రయత్నించారు. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. వ్యవసాయంపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకునే బొమ్మయ్య పొలం పక్కన మాజీ ఎమ్మెల్యే బీసీ గోవిందప్ప కంకర మిషన్ సంబంధించి క్వారీని ఏర్పాటు చేసుకొన్నాడు. నా పొలం పక్కన పది సంవత్సరాలుగా యంత్రాల ద్వారా తూటాలు పెట్టి బ్లాస్టింగ్ చేసి తీవ్ర నష్టం చేశారనీ బొమ్మయ్య వాపోతున్నాడు. ఇదే విషయంలో రెవెన్యూ అధికారులకు, పోలీసులకు పలుమార్లు అర్జీ రూపంలో ఇచ్చినా ఫలితం లేదని, నాపైనే ఎస్సీ ఎస్టీ కేసు పెట్టి జైలు పంపిస్తానని, పోలీసులతో అధికార అండతో మాజీ ఎమ్మెల్యే గోవిందప్ప బెదిరిస్తున్నారని ఆవేదన చెందుతున్నాడు. ఇప్పటికే తనకు రూ.30 లక్షలు నష్టం జరిగిందని, నిన్న కాక మొన్న నాలుగు ఎకరాలు మొక్కజొన్నను పశువులకు వదిలేసానని ప్రస్తుతం మొక్కజొన్న, వంకాయి నాటానని, దీనిని అయినా కాపాడుకొని అప్పులు కట్టుకొని కుటుంబాన్ని పోషించుకుందామంటే ఆ పంటలో కూడా రాళ్ళు దుమ్మ ధూళి పడి నష్టం వాటిల్లిందనీ కన్నీరు మున్నీరుగా విలపించాడు. నాకు న్యాయం చేయండి అని మాజీ ఎమ్మెల్యే గోవిందప్ప ను అడగగా నీ పైన ఎస్సీ ఎస్టీ కేసు పెట్టి జైలు పంపిస్తానని బెదిరించడంతో గత్యంతరం లేక పిల్లలతో కలిసి చనిపోవాలని నిర్ణయం తీసుకున్నానన్నారు. తహసిల్దార్ భాస్కర్ కు సమాచారం తెలియడంతో ఘటన స్థలానికి రెవెన్యూ సిబ్బంది చేరుకొని చరవాణి ద్వారా బొమ్మయ్య తో తహసిల్దార్ భాస్కర్ మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో బాధితుడు ఆత్మహత్యాయత్న ప్రయత్నాన్ని విరమించుకున్నాడు.

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ:** విద్యా ప్రదాత, నిరుపేదల పెన్నిది, ప్రజల హృదయాలను గెలుచుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు అనంతపురంలోనీ పల్లె నివాసంలో గురువారం కళాశాల చైర్మన్ పల్లె కిషోర్, వియాన్, వన్మా, వియ్యంకులు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి ,ఆయన సతీమణి సౌభాగ్య రాణి, యాజమాన్యం ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, మిత్రులు ,మనవరాలుతో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి పల్లె అభిమానులు ,టీడీపీ కుటుంబ సభ్యులు,బీజేపీ, జనసేన కార్యకర్తలు,నాయకులు అభిమానులు వందలాది మంది వాహనాల్లో తరలివచ్చి భారీ ఎత్తున గజమాలలు,పూలమాలతో పల్లెకు అభినందనలు తెలిపారు.పివికే కే పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా.వై మునికృష్ణారెడ్డి, బాలాజీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కె. చంద్రశేఖర్ రెడ్డి, బాలాజీ డిఈడి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వీర ప్రకాష్, పీవీకేకే డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జి. రాఘవేంద్ర ప్రసాద్,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా .బండి రమేష్ బాబు, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ డా.సుబ్బారావు, మన్మధేశ్వర్ రెడ్డి, అధ్యాపక బృందం, బోధ నేతర సిబ్బంది, అధికారులు, ప్రముఖులు,పల్లె అభిమానులు భారీగా తరలిరావడంతో పల్లె నివాసం అత్యంత జనసంద్రంగా మారింది. రక్తదాన శిబిరం, ప్రభుత్వ ఆసుపత్రి, అనాధాశ్రమం లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

## వారాంతపు సంతవేలం

**విశాలాంధ్ర-బొమ్మనహాల్:** మండలంలోని గోవిందవాడ గ్రామంలో శుక్రవారం కాయగూరలు వారంతపుసంత వేలంపాట సచివాలయంలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొన్నవారు ముందుగా రూ.5వేలు చెల్లించి వేలంపాటలు పాడవచ్చన్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచితే ఉద్యమం

**విశాలాంధ్ర-కణేకల్లు:** విద్యుత్ చార్జీలు పెంచితే ఉద్యమం తప్పదని సిపిఐ ఎం.గౌస్ పీర్ అన్నారు. గురువారం పట్టణంలో విద్యుత్ కార్యాలయం నందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ పేదల గుడిసెలో విద్యుత్తు బిల్ చార్జీలు ఆకాశానికి రెక్కలు వలే పెరుగుతున్నాయని వీరిని అడిగే వారు లేరని, పేదవాని ఇంటికి మినిమం బిల్లు వాడిన వాడుకోకపోయినా కనీస చార్జ్ అయిన ఒక పద్ధతిలో ఉండాలని రెండు వందల రూపాయల బిల్లు ఒకేసారి రూ.400లేదా రూ.600 రూపాయలు వస్తున్నదని, గృహానికి స్మార్ట్ మీటర్ పెట్టరాదని, ఒకవేళ పెట్టిన స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. హనుమేశు,షఫీ, హసీనా,ముల్లా శర్మాస్ బి ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**విశాలాంధ్ర-యాడికి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థనారి స శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం భాగముగా యాడికి మండలంలోని కమలపాడు గ్రామ సచివాలయంలో గురువారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, వైద్యులు పరమేశ్వర్ పాల్గొన్నారు. డాక్టర్ పరమేశ్వర్ గర్భవతులకు బాలింతలకు సలహాలు సూచనలు తెలిపారు. ఎన్ సి డి ఫోర్ లో భాగంగా ఇక్కడికి వచ్చిన పేషెంట్లకు బిపి షుగరు క్యాన్సర్ రక్తహీనత టీవీ పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలని, వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యత గురించి తెలియజేశారు గ్రామంలోని ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జుబేదా సూపర్ వైజర్లు రాంప్రసాద్ గౌడ్ శోభ కుమారి ఏఎన్ఎం జీనత్ రాజామణి ఎంఎల్ హెచ్ పి భాగ్యలక్ష్మి వరలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కరపత్రాలు విడుదల

**విశాలాంధ్ర-గుత్తి:** మున్సిపాలిటీ లో గల సమావేశంలో పి యం ఏ వై అర్బన్ 2.0 లో భాగంగా అంగీకార్-2025 సంవత్సర కరపత్రాలను గురువారం జబ్బార్ కమిషనర్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 (పి యం ఏ వై -యు 2.0) - అంగీకార్ -2025 ప్రచార అవగాహనా కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ లబ్ధిదారులకు,ప్రజలకు ఈ పథకం యొక్క ప్రయోజనాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి మునిసిపల్ అధికారులు,సిబ్బంది, టీడ్కో ,హౌసింగ్ సిబ్బంది ఏ హెచ్ పి, బీయల్ సి, సి యల్టీసి ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గర్భవతులు ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

**విశాలాంధ్ర-బెలుగుప్ప:** గర్భవతులు పుట్టబోయే బిడ్డకు ఆరోగ్యం పై జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి సశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం గర్భవతులకు పుట్టబోయే బిడ్డకు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి ఎంపీపీ పెద్దన్న మాట్లాడుతూ ఈనెల 17 నుండి సెప్టెంబర్ రెండు వరకు గర్భవతులకు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి వైద్య సిబ్బంది సూపర్వైజర్ వెంకటరమణ ఏఎన్ఎంలు రాధమ్మ జనసేన మండల అధ్యక్షులు సుధీర్ కుమార్ వైద్య సిబ్బంది గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక అవసరాలకు ఇసుకను రవాణా చేసుకోవాలి

**విశాలాంధ్ర-డి.హీరేహాళ్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల స్థానిక అవసరాలకు ఇసుకను ఉచితంగా తీసుకోవచ్చని ఆదేశాలు జారీ చేసారు. కేవలం రవాణా ఛార్జీలు, లోడింగ్ ఛార్జీలు తప్ప ఇసుకకు డబ్బు కట్టనవసరం లేదు. మన రాష్ట్రములో స్థానిక అవసరాలకు మాత్రమే ఉచితముగా ఇసుకను వాడుకోవచ్చు. ఇతర రాష్ట్రాలకు ఇసుకను తరలించడం నేరం. అలాగే ఇసుకను మన ఏరియాలో కూడా అవసరం లేకుండా డంప్ చేయడం కూడా నేరం.ఇసుకను అక్రమంగా డంప్ చేయడం, ఇసుకతో వ్యాపారం చేయడం ,మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు తరలించడం నేరం. రాయదుర్గం రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న కణేకల్, బొమ్మనహల్, డి హిరేహాల్ ,గుమ్మగట్టలి మండలాల్లో పైన తెలిపిన ఇసుకకి సంబంధించి నేరము ఎవరైనా చేస్తుంటే ఆయా మండల పోలీస్ స్టేషన్ ఎస్సైలకు తెలపాలని కోరారు. గురువారం అన్ని మండలాల్లో ఎస్సైలు వారి వారి పరిధిలో ఇసుక లభ్యత గల ప్రదేశాలు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో సిబ్బందితో కలసి తనిఖీలు చేయడం జరిగిందని ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## పల్లెకు అభినందనలు తెలిపిన పివికేకే పీజీ కళాశాల సిబ్బంది

**విశాలాంధ్ర - జేఎన్టీయూఏ:** విద్య ప్రదాత, శ్రీ బాలాజీ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పల్లె స్వగృహంలో పివి కేకే పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. వై.మునికృష్ణారెడ్డి పుష్పగుచ్ఛం, పండ్లు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామర్స్ హెచ్ఓడి జి.శ్రీనివాస రావు, అధ్యాపకులు టి.హరీష్,జి.దామోదర్ నాయుడు, పి. షేక్షావలి,వి.భువనేశ్వరి,డా.పి.దుర్గప్ప,పి.సంజీవ,సిహెచ్ సూర్యలక్ష్మి, పి.ప్రత్యూష,వైసి.పుల్లన్న,ఏ.మీవాణి,జే.మహేష్ బాబు,ఎస్.నీలూఫర్ ,ఎస్.ప్రతాప్ నాయక్ ,బి.సాయి శశాంక,బోధనతర సిబ్బంది ఐ .సురేష్‌బాబు,కె.మురళీమోహన్,జె.వెంకటరమణ,ఎం.విజయ్ కుమార్, డి.అలిపిరా, జె.ముత్యాలప్ప పాల్గొన్నారు.

## తండ్రిని చంపిన కొడుకు

**విశాలాంధ్ర-పామిడి :** పామిడి పట్టణంలోని బెస్త వీధికి చెందిన బెస్త సుధాకర్(45)ను అతని కుమారుడు ప్రకాష్ బుధవారం సుమారు అర్థరాత్రి సమయంలో తన ఇంటిలో ఉన్న రోకలి కట్టెతో సుధాకర్ తలపై గట్టిగా కొట్టడంతో తీవ్ర రక్త గాయం కావడంతో అక్కడికక్కడే మరణించాడు. పోలీసుల,స్థానికుల సమాచారం మేరకు బెస్ట్ సుధాకర్ ఐచర్ లారీ డ్రైవర్ అని, భార్య మీనాక్షిని మద్యం సేవించి ప్రతిరోజు భార్యతో గొడవ పడుతూ ఆమెను నానా దుర్భాషలాడుతూ, కొడుతూ ఉండేవాడని,దిన చర్యలో భాగంగా బుధవారం రాత్రి మద్యం ఫుల్‌గా సేవించి ఇంటికి తూలుతూ వచ్చి భార్య మీనాక్షితో గొడవపడి రగడ పెట్టుకున్నాడంతో తన కుమారుడు ప్రకాష్ తీవ్ర ఆవేశానికి గురై అక్కడే ఉన్న రోకలి కర్రతో బలంగా తలపై కొట్టడంతో చనిపోయినాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని తల్లికొడుకును అరెస్టు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రంకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

**విశాలాంధ్ర - కణేకల్లు :** కనేకల్ పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా గ్రామ వీఆర్ఏలు తమ సమస్యల పరిష్కారాలకు న్యాయం జరగాలని గురువారం రోజున కనేకల్ మండల కేంద్రంలోనీ తాసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ఏలకు గ్రామ ప్రమోషన్లు మంజూరు చేయాలని, తమ వేతనాలు పెంచాలని, అలాగే గ్రామాల్లో ఖాళీగా ఉన్న నైట్ వాచ్మెన్, అటెండర్ పోస్టులను వీఆర్ఏలతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు సరైన పే స్కేలు అమలు చేసి, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో న్యాయం చేయాలని కోరారు. అధికారుల నుంచి స్పష్టమైన హామీ వచ్చేంతవరకు తమ ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని వారు వెల్లడించారు. ధర్నా ప్రదేశంలో వీఆర్ఏలు నినాదాలు చేస్తూ, తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

## ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**విశాలాంధ్ర-గుంతకల్లు :** స్థానిక ఆర్టీసీ డిపోలో ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించాలని గురువారం గుంతకల్లు ఆర్టీసీ డిపోను పరిశీలించడానికి వచ్చిన ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి) ద్వారకా తిరుమల రావుకు గుంతకల్లు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు తమకు ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఔట్సోర్సింగ్ కార్మికులు మాట్లాడుతూ కాంట్రాక్టర్లు విధానాన్ని రద్దుచేసి ఆప్కోస్‌లో కలిపి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,తమకు న్యాయం చేయాలని అవుట్సోర్సింగ్ కార్మికులు ఎండిని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 19, సెప్టెంబర్ 2025



## ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలి

విశాలాంధ్ర-రొళ్ల: ఎస్సీల వర్గీకరణకు ప్రస్తుతం జరుగు తున్న అసెంబ్లీ సమావేశంలో ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని లేకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అలుపనపల్లి శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్పకు దండోరా నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అలుపనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏ.బి.సి.డి వర్గీకరణ అమలు అయ్యేంతవరకు ఎస్సీ ఉద్యోగ నియామకాలు ఆపాలని,మాదిగ విద్యార్థు లకు న్యాయం జరిగేలా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఎస్సీ ఉపకు లాల కార్పొరేషన్లకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని,ఆటో డ్రైవర్ల కష్టాల నుండి గట్టెక్కించడానికి రోజుకు 5లీటర్ల ప్రకారం 50 శాతం సబ్సిడీతో ఇంధనం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయుకులు గోవిందప్ప.యరగుంటప్ప. పునీత్ కుమార్, గుడ్డుగురికి అంజి,టి.డి పల్లి హనుమంత రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవిన్యూ సహాయకులు నిరసన

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని గ్రామ రెవెన్యూ అసిస్టెంట్లు తహశీల్దార్ కార్యాలయం ముందు గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో గ్రామా రెవిన్యూ సహాయకులు మాట్లాడుతూ తమకు చెందిన ప్రధానమైన సమస్యలు పే స్కేల్ అమలు చేయాలని నామినీలకు రెవిన్యూ సహాయకులుగా నియమించాలని అర్హులకు పదోన్నతులు ఇవ్వాలని కారుణ్య నియామకాలు వంటి సమస్యలను నేటికీ పరిష్కరించలేదని వీటిని పరిష్కరించాలనే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు.

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బుక్కపట్నం: మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి 72వ జన్మదిన పురస్కరించుకొని మండల కేంద్రంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తేరు కూడలిలో భారీ కేక్ కట్ చేసి మాజీ మంత్రిని గజమాలతో భారీగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో మాజీ మంత్రి పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, ప్రజలు భారీగా పాల్గొని మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళలకు మరింత ఆరోగ్యం

విశాలాంధ్ర - అగళి : మండలంలోని ఇనగలూరులో గురువారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం అను సమగ్ర ఆరోగ్య ప్రచార, సేవా కార్యక్రమాన్ని ఇనగాలూరు ఆరోగ్య ఉపకేంద్రం లో ఎన్ సి డి.4.0 వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో హెచ్.బి, బిపి, షుగర్, క్యాన్సర్ పరీక్షలు చేశారు. కుటుంబ నియంత్రణ సేవలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ మంజులనటరాజ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రోగ్రాం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో సెక్షన్ అంగనవాడి టీచర్స్, హెల్త్ ఆశ వర్కర్లు అంగనవాడి ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నూతన బార్ల మద్యం పాలసీ లాటరీ ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నూతన బార్ల మద్యం పాలసీ 25- 28 లాటరీ ప్రక్రియ విధానం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ సమక్షంలో నూతన బార్ల పాలసీ 25-28 లాటరీ ప్రక్రియ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం రీ నోటిఫై చేయబడిన 05 మద్యం బార్లలో మూడు బార్లకు మాత్రమే అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనడం జరిగిందన్నారు. దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ ద్వారా 03 బార్లను దరఖాస్తుదారులకి కేటాయింపు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్లు తో పకడ్బందీగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ గోవింద నాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.నరసింహులు, ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ వారి సిబ్బంది, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో హెూమ్‌లో ఫ్రెండ్స్ షటిల్ టోర్నమెంట్ నిర్వహణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్జీవో హెూం లో ఈనెల 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు మూడు రోజులు పాటు ఫ్రెండ్స్ సెటిల్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి, ఎన్జీవో హెూం అధ్యక్షులు పెనుబోలు శంకర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర మంత్రి వర్యులు సత్యకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ధర్మవరం నియోజకవర్గంలో ఉన్నటువంటి షటిల్ క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొని ప్రతి ఒక్కరికి మూడు రోజులు పాటు ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనే జట్లు ఎంట్రీ ఫీజు రూ.300 ఈనెల 24వ తేదీ లోపు చెల్లించాలన్నారు. ఈ టోర్నమెంట్ ఉదయం 6.గంటల నుంచి సాయంకాలం 4.గంటల వరకు నిర్వహించబడును అని తెలిపారు. విజేతలకు సత్యసాయి జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి అన్ని బహుమతులు విరాళంగా అందజేస్తున్నారు అన్నారు.

## చలో మెడికల్ కళాశాల

విశాలాంధ్ర - అగళి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ సెప్టెంబర్ 19న (శుక్రవారం) నిర్వహించే చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో 'చలో మెడికల్ కాలేజ్' పేరుతో మెడికల్ కాలేజ్ దగ్గరకు శాంతియుతంగా పెద్ద ఎత్తున వెళ్ళి, వాస్తవ పరిస్థితులను మీడియా మిత్రుల ద్వారా ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శుక్రవారం ఉదయం 10 గంటలకు పెనుకొండలోని మడకశిర రోడ్డులో ఉన్నా మెడికల్ కాలేజ్ దగ్గరకు తరలి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్గనైట్ సెక్రటరీ జయకుమార్ కోరారు.

## వీఆర్ఏలు సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ : రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఆర్ఏలు తమ సమస్యలు పరిష్కరించాలని రెండు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం ముదిగుబ్బ రెవిన్యూ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టిన వీఆర్ఏలకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో తాసిల్దార్ నారాయణ స్వామికి అందజేశారు. చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే వీఆర్ఏల సమస్యలను ఏ ప్రభుత్వం వచ్చినా పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ స్థానిక నాయకులు గంగిరెడ్డిపల్లి నాయుడు, ముత్తులూరి మధు, లింగోట్ల ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆకలి కేకలు..!

- 2 రోజులుగా పస్తులు ఉంటున్న విద్యార్థులు
- అయోమయ స్థితిలో విద్యార్థులు
- అధికారుల పర్యవేక్షణ లోపం..

విశాలాంధ్ర - అమరాపురం : మండలకేంద్రంలోని కోరేవ్ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అధికారుల పర్యవేక్షణ లోపంతో గత రెండు రోజులుగా మధ్యాహ్నం భోజన పథకం బంద్ అయింది. దీంతో విద్యార్థులు రెండు రోజులుగా వస్తువులు ఉండాల్సిన పరిస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చింది ఈ పాఠశాలలో 57 మంది విద్యార్థులు ఉండగా ముగ్గురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద వంట చేయడానికి స్థానికంగా ఎవరు ముందుకు రాకపోవడంతో అమరాపురం మండల కేంద్రం నుండి. ఓ ఏజెన్సీని నియమించి అక్కడనుండి రోజు కోరేవ్. గ్రామం పాఠశాలకు వచ్చి వంట చేసి విద్యార్థులకు వండిపెట్టి సదరు ఏజెన్సీ అమరాపురంకు వెళ్ళిపోతున్నట్లు విద్యార్థులు గ్రామస్తులు వాపోతున్నారు. ఈ క్రమంలోని బుధవారం, గురువారం, రెండు రోజులు కూడా ఏజెన్సీ వ్యక్తిగత కారణం చేత కోరేవ్ గ్రామం పాఠశాలకు విద్యార్థులకు వంట వండి పెట్టడానికి రాకపోవడంతో విద్యార్థులు రెండు రోజులుగా పస్తువులు ఉన్నట్లు స్వయంగా విద్యార్థులు వాపోతున్నారు. గత రెండు రోజులుగా విద్యార్థులు. తమ తమ ఇళ్లకు వెళ్లి ఇంటిలో తిని వస్తున్నట్లు పలువురు విద్యార్థులు వాపోయారు. కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో తింటారని ఉదయాన్నే కూలీ పనులకు వెళ్లడంతో పాఠశాలలో ఏజెన్సీలు అన్నం వండకపోవడంతో చాలామంది విద్యార్థులు రెండు రోజులుగా పస్తులు ఉంటున్నట్లు పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయమై పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను పలువురు విలేకరులు మధ్యాహ్న భోజన పథకం గురించి పాఠశాలలో ఏజెన్సీలు విద్యార్థులకు సక్రమంగా వండి పెడుతున్నారా లేదా అని ఉపాధ్యాయులను అడిగితే ఏజెన్సీలు విద్యార్థులకు సక్రమంగానే అన్నం వండి పెడుతున్నారని ఇంతకుముందే పిల్లలు తిన్నారని అబద్ధాలు చెప్పారు. అటు నుంచి తమ తమ ఇళ్ల నుంచి వస్తున్న విద్యార్థులను గమనించి ఎక్కడి నుంచి వస్తున్నారనీ విలేకరులు వారిని ప్రశ్నించగా అన్నం తినడానికి ఇంటికి వెళ్లి వస్తున్నామని సమాధానం చెప్పగా... ఎందుకు పాఠశాలలో మీకు అన్నం పెట్టడం లేదా అని విద్యార్థులను ప్రశ్నించగా అప్పుడు పాఠశాల బండారం బయటపడింది. ఈ విషయమై వెంటనే విలేకరులు సదరు ఉపాధ్యాయులను కలిసి అడుగగా లేదు రెండు రోజుల నుంచి ఏజెన్సీలు అన్నం వండి పెట్టలేదని సమాధానం చెప్పారు. ఈ విషయమై వెంటనే సదరు మండల విద్యాశాఖ అధికారి దృష్టికి విలేకరులు తీసుకెళ్ళు వివరించగా అందుకు ఆయన నిర్లక్ష్యమైన సమాధానం చెప్పడంతో పాటు మీకు తోచిన విధంగా మీరు రాసుకోండనీ వ్యంగంగా సమాధానం చెప్పినట్లు తెలుస్తుంది ఇదే కాక స్థానికంగా ఉన్న అధికార పార్టీకి చెందిన వినాయకుడు ఈ విషయమై అతని దృష్టికి తీసుకెళ్లి వివరిస్తే నన్ను అడగడానికి నువ్వేవడని నీకు ఇష్టం ఉన్నచోట చెప్పుకోమని సదరు ఎంఈఓ ఆ నాయకుని పైకూడా నిర్లక్ష్యమైన సమాధానం చెప్పడంతో పాటు, అతనిపై దురుసుగా మాట్లాడినట్లు తెలుస్తుంది. సదరు ఎంఈఓ మండల వ్యాప్తంగా దాదాపు 60 పాఠశాలకు పైగా ఉండగా ఏ ఒక్కపాఠశాలను కూడా తనిఖీకి చేయకపోవడమే గాక తనకు ఇష్టారాజ్యంగా సదరు ఎంఈఓ వ్యవహరిస్తున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా విద్యాధికారులు సదరు ఎంఈఓపై సమగ్రమైన విచారణ జరిపి ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని మధ్యాహ్న భోజన పథకంలో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత ఉన్నతాధికారులకు ఎంతైనా ఉంది..

**ఎంఈవో వివరణ :** కోరేవ్ గ్రామంలో స్థానికంగా వంట చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో తాను అమరాపురంలో వంట చేయడానికి ఓ వ్యక్తిని ఒప్పించి ఇక్కడి నుండి కోరేవ్ గ్రామానికి వంట చేయడానికి పంపిస్తున్నానని. ఆ గ్రామంలో దళితులు బీసీ కులానికి చెందిన వ్యక్తులు ఉన్నారని దళితులు వంట చేయడానికి ముందుకు వస్తే బీసీలు ఒప్పుకోవడం లేదని పోనీ బీసీలు చేయడానికి ముందుకు రండి అంటే వాళ్లు కూడా రావటం లేదని దీంతో పెద్ద సమస్యగా మారిందని ఈ విషయంలో తనేమి చేయలేనని ఏజెన్సీ వాళ్ళ ఇంటిలో ఎవరో అనారోగ్యానికి గురైన కారణంగా రెండు రోజులు ఏజెన్సీలు వంట చేయడానికి రాలేదని నేను విద్యార్థులకు వంట చేయించి పెట్టడానికి సాధ్యమవుతుందా మీకు ఇష్టం వచ్చింది రాసుకోమని నిర్లక్ష్యంగా విలేకరులకు సదరు ఎంఈఓ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది.

### సోలార్ మాయలోపడి

## హక్కులు కోల్పోకండి

విశాలాంధ్ర-నంబులపూలకుంట : సోలార్ మాయలో పడి భూములపై హక్కులు కోల్పోరాదని సిపిఎం,ఏపీ రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. సోలార్ కంపెనీల పేరుతో వేల ఎకరాల పచ్చని పంట పొలాలను బలవంతంగా లాక్కోనే ప్రయత్నాలు మళ్లీ మొదలయ్యాయని,రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏపిఐఐసి ఆధ్వర్యంలో మొత్తం 10వేల ఎకరాల భూములను సోలార్ పరిశ్రమల పేరిట స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోందని తెలిపారు. సంవత్సరాల తరబడి చెమటోడ్చి భూమిని సాగుబాటుకు సిద్ధం చేసిన రైతు, ఒక్క సంతకంతో అన్నీ కోల్పోవాల్సి వస్తోందని,ఉపాధి పోతుంది, పంటలు పోతాయి, జీవనాధారం పోతుంది. చివరికి లాభాలు మాత్రం కంపెనీల జేబుల్లోకి వెళ్తాయి. రైతుకు మాత్రం మిగిలేది అప్పుల బారం, నిరాశ్రయత్వం అని తెలిపారు. భూ స్వాధీన చట్టం 2013 ప్రకారం రైతులకు పలు హక్కులు ఉన్నా, వాటిని పాటించకుండా ప్రభుత్వమే చట్టాన్ని ఉల్లంఘిస్తోందని, రైతు కోసం కాదని, పెట్టుబడిదారుల కోసం మాత్రమే చట్టాలు వంగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు అమ్మకూడదని, భవిష్యత్ తరాల కోసం భూములను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యల అన్నింటిపై విజయవాడ కేంద్రంగా సెప్టెంబర్ 24వ తేదీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారని, మండలం నుండి పెద్ద ఎత్తున రైతులు పాల్గొనాలని కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న,జిల్లా కార్యదర్శి రామక్రిష్ణ,జిల్లా కమిటీ సభ్యులు జీఎల్ నరసింహులు, పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ విఆర్ఏ సంఘం జిల్లా నాయకులు నరసప్ప ,అంజనప్ప మాట్లాడుతూ వీఆర్ఏల ప్రధాన సమస్యలు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని నామినల్ను వీఆర్ఏలుగా నియమించాలని ప్రమోషన్స్ కారుణ్య నియామకాలు వంటి సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని గత ప్రభుత్వం హయాంలో మనం నిర్వహించిన చలో విజయవాడ కార్యక్రమం సందర్భంగా మన సంఘం నాయకత్వం రెండు కేసులు పెట్టడం జరిగింది ఒక కేసులో 25 మంది వీఆర్ఏలు ఇంకొక కేసులో 35 మంది విఆర్ఎల్ పైన అక్రమంగా అన్యాయంగా దౌర్జన్యంగా గత ప్రభుత్వం కేసు కేసులు పెట్టడం చాలా దుర్మార్గమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది .రాబోయే భవిష్యత్తుతో పోరాటం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు లక్ష్మి, ఇతర వీఆర్ఏలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండలంలోని మేకల చెరువు మరియు మరి కొమ్మ దిన్నె గ్రామాలలోని రైతు సేవా కేంద్రం వద్ద మండల తహసీల్దార్ దేవేందర్ నాయక్, వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది సహకారంతో రెండు గ్రామాలలో కలిపి 25.2 మెట్రిక్ టన్నుల (560 బస్తాలు) యూరియాను 280 మంది రైతులకు సరఫరా చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. మండలంలో కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది నరసింహారెడ్డి, కార్తీక్, , సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నలుగురు ముద్దాయిల అరెస్ట్

విశాలాంధ్ర-కదిరి: గత నెల 27న కుటాగుళలో జరిగిన కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సీఐ డివి నారాయణ రెడ్డి తెలిపారు.కుటాగుళ్ల గ్రామములోని పులివెందుల క్రాస్ వద్ద జరిగిన పరస్పర గొడవలు,హాస్పిటల్ వద్ద డాక్టర్లపై దాడి జరిగిన నేపథ్యంలో గతంలో 8 మందిని అరెస్ట్ చేశామని నేడు మరో నలుగురిపై గిరి నాయక్,చంపా నాయక్,రెడ్డప్ప నాయక్,ప్రదీప్ నాయక్ అరెస్ట్ చేసినట్లు తెలిపారు.పట్టణంలో ఎక్కడైనా గొడవలకు పాల్పడిన వారిని ఉపేక్షించే పరిస్థితి లేదని,అలాంటి వారిపై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదుతో పాటు రౌడీషీట్ నమోదు చేస్తామని తెలిపారు. కేసులో మొత్తం 12 మందిపై రౌడీషీటర్లుగా నమోదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ, పిజీ కళాశాలలో శ్రీ బాలాజీ విద్యాసంస్థల అధినేత మాజీ మంత్రివర్యులు డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలను కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో మమేకమై ,రఘునాథరెడ్డి సాధించిన విజయాలు గూర్చి, ఆయన ఎదిగిన తీరు గురించి వారు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు.

## దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్హెచ్ భాష, సిఐటియు కన్వీనర్ అయూబ్ఖాన్, చేనేత కార్మిక సంఘం పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు ఖాదర్బాషా హరి తెలిపారు. ఈ సందర్భంగా వారు సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌పై బుక్కపట్నంలో దాడి చేసిన వెలుగు సీసీ రవీంద్ర, బుక్ కీపర్ నాగరాజు, డిఆర్‌డిఏ పిడిలపై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి.వెంకటస్వామి, ఇంతియాజ్, బాబావలి. తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి ప్రముఖులు విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని శాంతినగర్ మూడవ వార్డులో గల శ్రీ అభీష్టం చౌడేశ్వరి దేవి ఆలయమునకు పట్టణంలోని పట్టణ ప్రముఖులు బీరే కేశవ రూ.20వేలు, జిల్లా భావని పదివేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా గుడి కమిటీ గూడూరు గోపి చింతా పెద్ద మునిస్వామి, పోలా లక్ష్మీ రంగయ్య, బలం జనార్ధన ,మద్దన ఓబులేషు, గోపాలు, చింతా భాస్కర్,జీలకర్ర కృష్ణ, దాసరి నాగేంద్ర, మద్దెన మోహన, మూడవ ఇంచార్జ్ మేకల లోకేష్,దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలిపారు. దాతలు మాట్లాడుతూ ఆలయానికి తమ వంతు తరుపున విరాళం ఇవ్వడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రతి వ్యక్తి దాన గుణమును అలవర్చుకోవాలని తెలిపారు.

## గుండెపోటుతో వైసీపీ నాయకుడు మృతి

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని పళారం గొల్లహట్టి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు సిద్దలింగప్ప వయసు 60 గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మడకశిర వైసిపి సమన్వయకర్త ఈరలక్కప్ప మృతుని స్వగ్రామం చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సతీష్ బాబు,మండలపల్లి సర్పంచ్ అశ్వత్, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక గ్రంథాలయంని గురువారం ఉమ్మడి జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పీ.రమ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పంచాయతీల నుండి సంస్థకు రావలసిన సెస్ బకాయిలను జమ చేయవలసిందిగా కోరుతూ గ్రంథాల సభ్యత్వం కూడా గ్రంథాల అధికారి నాగరాజుకు ఆదేశించారు.

## రైతు బతుకుబండి ఆగిపోతోంది కానీ ఓజీ టికెట్ రూ.వెయ్యా..?

విశాలాంధ్ర-ధర్మవరం: రైతుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం, సినిమా టికెట్ ధరలను మాత్రం ఆకాశానికెత్తుతున్నదని ధర్మవరం బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జి సాకే వినయ్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రైతు రోజువారీ కష్టానికి తగిన కనీస మద్దతు ధర కూడా ఇవ్వలేని ప్రభుత్వం, ఎరువుల కొరతతో రైతులు ఆత్మహత్యలకు దారి తీస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం చర్యలు ఎందుకు చేపట్టడం లేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అదే తెల్లవారు జామున 1గంటకు ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చి, ఒక్కో టికెట్‌ను 1000 రూపాయలకు వసూలు చేసేందుకు మార్గం కల్పించడం, మరి సాధారణ ప్రజల ప్రయోజనమా లేక వ్యాపార వర్గాలకోసమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ బత్తలపల్లి ఇంచార్జి అమర్నాథ్, ధర్మవరం కార్యదర్శులు కొండా, బాలాజీ నాయక్, శ్రీ సత్యసాయి జిల్లా రైతు సంఘం నాయకులు నారిగొల్ల కుళ్లాయప్ప, బిఎస్పీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతోనే బలమైన కుటుంబం

విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామ ప్రజలందరూ కూడా స్వస్థ నారి ససక్తే పరివార అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వసంతపురం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ఆరోగ్యమైన మహిళలు బలమైన కుటుంబం గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఈ కార్యక్రమం నందు రక్తపోటు మధుమేహం నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకి ఏ సేవలు అందుతాయో వివరించారు. వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు కిషోర్ బాలికల ఆరోగ్య పరీక్షలు గురించి మానసిక వైద్య సేవలు గురించి ప్రజలకు సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పిలు, హెల్త్ అసిస్టెంట్లు, గ్రామ పెద్దలు ఆశా కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## ఓటీపిలతో రిజిస్ట్రేషన్‌కు సమస్య..

విశాలాంధ్ర-చిలమత్తూర్: మండల కేంద్రంలోని స్థానిక సబ్ రిజిస్ట్రారు పరిధిలోని దస్తావేజు లేఖరులు ఇటీవల ప్రభుత్వం తెచ్చిన ఓటిపి విధానంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు, రిజిస్ట్రేషన్ చేసేందుకు దస్తావేజు లేఖర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక సబ్ రిజిస్టర్‌కు గురువారం వినతి అందించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంఘం పిలుపు మేరకు ఈ నెల 19,20న పెన్ డౌన్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## యానిమేటర్ సురేష్‌పై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - గుడిబండ : మండలంలోని పిసికిరి గ్రామంలో గతంలో మహిళా సంఘాలకు సంబంధించిన నిధులను దుర్వినియోగం చేసిన యానిమేటర్ సురేష్‌పై చర్యలు తీసుకోవాలంటూ గ్రామ మహిళా సంఘ సభ్యులు గురువారం గుడిబండ సబ్ ఇన్స్పెక్టర్ రాజకుల్లయప్పకు, డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తికి ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో రెండు సంవత్సరాలుగా యానిమేటర్‌గా పని చేస్తూ దాదాపు రూ.18 లక్షల రూపాయల అవినీతి చేసి ఈ విషయంపై సామూహిక జిల్లా ,పోలీస్ శాఖ అధికారులకు గతంలోనూ కూడా ఫిర్యాదు చేశామని అయినా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఇప్పటికైనా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని మహిళా సంఘ సభ్యులు కోరారు.కార్యక్రమంలో తెదేపా జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ్, గ్రామైఖ్య సంఘం కార్యదర్శి చంద్రకళ, మహిళా సంఘాల సభ్యులు షాతాజబి, పుట్టమ్మ, మహాలక్ష్మి, గంగమ్మ, లక్కమ్మ, భాగ్యమ్మ, శాంతమ్మ, దేవిరమ్మ, సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు దస్తావేజు లేఖర్లు పెన్‌డౌన్

విశాలాంధ్ర-బుక్కపట్నం: రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన విధానాలను వ్యతిరేకిస్తూ రెండు రోజులపాటు దస్తావేజులేఖర్లు పెన్ డౌన్ ప్రకటించినట్లు దస్తావేజులేఖర్ల సంఘం నాయకులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు ప్రభుత్వము నూతనంగా ప్రవేశపెట్టిన ఆధార్ ఓటిపి, ప్రీమియం టు సాఫ్ట్వేర్ వలన డాక్యుమెంట్లు తయారీ, తీవ్ర అంతరాయం కలుగుతుందని, ప్రభుత్వం ప్రకటించిన కొన్ని విధానాల్లో మార్పు తీసుకురావాలని రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులపాటు పెన్ డౌన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద కూడా పెన్డౌన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 19, సెప్టెంబర్ 2025

# ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

**మాజీ మంత్రికి గజమాలతో స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు**

**సత్యమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**విశాలాంధ్ర-పుట్టపర్తి:** నియోజవర్గంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి జన్మదిన వేడుకలు తెలుగు యువత నాయకులు రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో హనుమాన్ కూడలిలో కేక్ కట్ చేసి గజమాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అక్కడి నుంచి బుక్కపట్నం లో టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాలలతో ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానికంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. సత్యమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి పార్టీల నాయకులు, ప్రముఖులు ,కార్యకర్తలు పూలమాలతో మాజీ మంత్రిని ప్రత్యేకంగా సత్కరించారు. పుట్టపర్తిలోని వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు స్వీట్లు పంపిణీ చేశారు. అక్కడి నుంచి పుట్టపర్తి టీడీపీ కార్యాలయానికి విచ్చేశారు. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు పుట్టపర్తికి విచ్చేసి మాజీ మంత్రికి భారీగా పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేకంగా కేక్ కట్ చేసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పల్లె అభిమానులు భారీగా తరలిరావడంతో పుట్టపర్తి పల్లె క్యాంపు కార్యాలయం అత్యంత జనసంద్రంగా మారింది. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా అక్కడికి విచ్చేసిన వారందరికి అన్నదానం,తేనీటి విందు ఏర్పాటు చేశారు. మాజీ మంత్రికి పుట్టపర్తి నియోజవర్గంలోని ఆమడ గూరు,ఓడి చెరువు, నల్ల మాడ,బుక్క పట్నం, కొత్త చెరువు, పుట్టపర్తి మండలాల టీడీపీ కన్వీనర్లు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు,భారీగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు గోపాల్ రెడ్డి,సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి యువనాయకులు రామారావు, లక్ష్మీ పతి, గంగాధర్ నాయుడు, ఓబులేసు, శ్రీరామ్ రెడ్డి ,పుల్లప్ప, కొత్తచెరువు చెందిన టిడిపి పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు మండల కన్వీనర్ రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి తుమ్మల మహబూబ్ బాషా, సర్పంచులు సాగునీటి సంఘం అధ్యక్షులు, సింగల్ విండో డైరెక్టర్లు ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంగా మార్చండి

**విశాలాంధ్ర-గుడిబండ :** నిత్యం వందలాది మంది ప్రజలు వివిధ రకాల రోగాలతో చికిత్స కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారు. కాని ప్రజలకు అవసరమైన మందులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రోగులకు సరైన చికిత్సను వైద్యసిబ్బంది అందించలేకపోతున్నారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజల పాలిట వరంగా గుడిబండ పిహెచ్‌సి ఆరోగ్య కేంద్రం అందుబాటులో ఉంది. మహిళలకు సాధారణ ప్రసవాలు నిర్వహించడంలో గుడిబండ పిహెచ్‌సి సిబ్బంది సేవలు అమోఘమనే చెప్పాలి. చిన్న చిన్న సమస్యలకే ఆపరేషన్లు నిర్వహిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యమైనంత వరకూ సాధారణ ప్రసవాలు చేయడంలో గుడిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరుంది. గుడిబండ మండలం నుంచే కాకుండా అమరాపురం,రొళ్ళ మండాలాల ప్రజలు గుడిబండ పిహెచ్సిని ఆశ్రయిస్తున్నారు. కానీ ప్రతి నిత్యం వందలాది మంది ప్రజలు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తున్నా సిబ్బంది కొరతతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న పిహెచ్‌సిను సిహెచ్‌సిగా మారిస్తే అవసరమైన వైద్య సిబ్బందితో పాటు సౌకర్యాలు కూడా అందుబాటులోకి వస్తాయి. మండలంలోని కొంకల్లు,ఎస్ రాయపురం, పూజారి పల్లి,ఎస్ఎస్ గుండ్లు గ్రామాలను గుండుమల పిహెచ్ సి లో కలిపినా సరైన రవాణా సౌకర్యాలు లేక ఈ గ్రామాల ప్రజలు వైద్య సేవల కోసం గుడిబండ ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారు. దీంతో ఆరోగ్య సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతోంది. గుడిబండ పిహెచ్‌సిను అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కావున ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని పిహెచ్సిను సిహెచ్‌సిగా నవీకరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గ్రామాల్లో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

**విశాలాంధ్ర - నార్పల :** గ్రామాల్లో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రాల్లోని కుక్కల బావి అంబేద్కర్ కాలనీకి వెళ్లే దారిలో కల్వర్టు క్రింద చెత్త చెదారం పేరుకుపోవడం వలన మురికి నీరు రోడ్డుపైకి చేరి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బ్లాక్ అయిన డ్రైనేజీ శుభ్రం చేయించాలని మరోసారి ఇటువంటి జరగకుండా చూడాలని అధికారులు ఆదేశించారు. గ్రామంలో ఇళ్ల ముందర మురుగునీరు అధికంగా పారుతోందని, ఇలా అయితే ప్రజలు అనారోగ్యానికి గురవుతారని అన్నారు. ఇంకోసారి ఇటువంటి డ్రైన్ బ్లాకేజ్ కాకుండా ఎప్పటికప్పుడు ప్రతి ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి శ్యామలకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశించడమైనది.

## వాహన మిత్ర దరఖాస్తు చేసుకున్న ఆటో డ్రైవర్లు

**విశాలాంధ్ర - బెలుగుప్ప :** మండలంలో ఆటో డ్రైవర్లు వాహన మిత్ర ఆర్థిక సహాయం కొరకు పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర కింద ఒక్కొక్కరికి రూ. 15వేలు ఆర్థిక సాయం చేయడంతో భాగంగా ఈ నెల 17నుంచి 19తేదీ లోపు గ్రామ వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. అక్టోబర్ ఒకటో తేదీ నేరుగా వారి ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుంది. ప్రభుత్వం సూచన విధంగా ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సు వాహన రిజిస్ట్రేషన్లు వంటి ముఖ్యమైన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో రక్తదానంపై అవగాహన

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ"లో భాగంగా రక్తదాన అవగాహన కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథిగా డా.కె.శ్వేత, మేడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ శ్వేత, ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది రోగులకు ప్రతి సంవత్సరం రక్తమార్పిడి అవసరం అని, శస్త్రచికిత్సలకు, ప్రమాదాల తర్వాత, కొన్ని వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం అవసరం అని తెలిపారు. ఒక వ్యక్తి రక్తదానం చేయడం ద్వారా ప్రాణాంతక పరిస్థితుల్లో ఉన్న ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు నని, రక్తదానం చేసే వారు ప్రాణాలను కాపాడే దేవతలతో సమానం అని తెలిపారు. ప్రతీవొక్కరు మీ మొబైల్స్‌లో వాట్సప్ నంబర్తో పాటు ప్రతి ఒక్కరి బ్లడ్ గ్రూప్‌ను కూడా సేవ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. గోపాల్ నాయక్, డా.ఎస్ షమీవుల్లా, ఎన్.సి.సి. అధికారి ఎస్.పావని, ఎ.కిరణ్ కుమార్,ఎం.భువనేశ్వరి, యం.పుష్పావతి బి.ఆనంద్, యం సరస్వతి, జి.మీనా, జి.ధనుంజయ, తదితర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదానం అనేది పరబ్రహ్మ సేవతో సమానం

**విశాలాంధ్ర-ధర్మవరం:** అన్నదానం అనేది పరబ్రహ్మ సేవతో సమానమని యువర్స్ ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు వై కే శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సహాయకులకు 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గురువారం దాతల సహాయ సహకారములతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం మాకెంతో తృప్తిగా, సంతోషంగా ఉంది అని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ యువర్స్ ఫౌండేషన్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం శుభదాయకమని, డేట్ అన్నదాన కార్యక్రమం రోగులకు సహాయకులకు వరం లాగా మారిందని తెలుపుతూ వారికి ప్రభుత్వ ఆసుపత్రి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కేతా లోకేష్, సుంకు సుకుమార్, సత్రశాల మల్లికార్జున, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖరుల నూతన కార్యవర్గం ఎంపిక

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని దస్తావేజు లేకరులు వారి సహాయకుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా కృష్ణాపురం జావిద్ భాష, ఉపాధ్యక్షులుగా బారు భాస్కర్, కార్యదర్శిగా జూటూరు మహేంద్ర, సహకార దర్శిగా తొండమాల నాగార్జున, కోశాధికారిగా సింగేటి మల్లికార్జున ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు జావిద్ భాష మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షులుగా ఎన్నుకున్న నా తోటి దస్తావేజు లేఖరులకు ,సహాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ముఖ్యంగా దస్తావేజు లేఖరుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని సహాయకులకు చేదోడు వాదోడుగా ఉంటూ వారు వృత్తి పట్ల ఏ సమస్యలు ఉన్నా వారికి సలహాలు సూచనలు అందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దస్తావేజులేఖరులు అల్లం రామాంజి, బాలాజీ, వాజిద్ ,గోపి, కామనూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అడవుల సంరక్షణలో భాగస్వాములు కండి

**విశాలాంధ్ర-ధర్మవరం:** అడవుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అడవుల సంరక్షణలో అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల చేత సహజ వనరులను రక్షిస్తామని విద్యార్థుల ప్రమాణం చేయించారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ వనితావని అధ్యక్షత వహించడం జరిగిందన్నారు. సహజ వనరులైన అడవుల యొక్క ప్రాముఖ్యత, అడవుల వల్లే ఆహారం ఆక్సిజన్ వాటర్ ఎకో సిస్టం సాయిల్ కన్జర్వేషన్ టెంపరేచర్ బ్యాలెన్స్ మెయింటైన్ చేయబడి, సమస్త జీవరాసులకు జీవనాధారం కల్పిస్తున్నాయని వాటిని అగ్నికి ఆహుతి చేస్తే ఊరుకోమని ఏ అధికారినైనా ప్రశ్నిస్తామని విద్యార్థులు తెలిపారు. కరువు జిల్లాలో వాల్టా చట్టాన్ని ధిక్కరించిన వారిని, వారికిసహకరించిన అధికారులను ప్రశ్నిస్తామని విద్యార్థులు ప్రమాణం చేశారు. కళాశాలలో చదువుపై దృష్టి ఉంచకపోతే మీ హక్కులను కోల్పోతారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఓబుల్ నాయుడు, శంకర్, యువర్ ఫౌండేషన్ సభ్యులు, కేతా లోకేష్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభయాన్ కార్యక్రమం

**విశాలాంధ్ర-పామిడి:** పామిడి మండలంలోని గజరాంపల్లి గ్రామంలో గురువారం జరిగిన స్వస్థి నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆకస్మికంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డిఎంహెచ్ ఓ) డాక్టర్ ఇబి.దేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మహిళలందరికి వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఆదేశాల ప్రకారం అనంతపురంలోని జేఎన్ టీయు ,యన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో క్యాంపస్ డిస్పెన్సరీ సెంటర్ లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని డి యం హెచ్ ఓ డాక్టర్ ఈ బీ దేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, డెమో త్యాగరాజ్, గంగాధర్,సుధాకర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

## బుగ్గ రామలింగేశ్వరుడి హుండీ లెక్కింపు

**విశాలాంధ్ర - తాడిపత్రి :** పట్టణం పక్కనే ఉన్న పెన్నానది ఒడ్డున వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం శాశ్వత హుండీ లెక్కింపు చేసినట్లు ఈవో రామాంజనేయులు చెప్పారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుగ్గ రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు 27/11/2024 నుండి 18/09/2025 సంవత్సరానికి సంబంధించి అనంతపురం డివిజన్ దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ యం.వన్నూరు స్వామి ఆధ్వర్యంలో శాశ్వత హుండీ లెక్కింపు సేవాకర్తలు లెక్కించగా దాదాపు 6,64,995/- రూపాయలు నగదు ఉన్నట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ కమిటీ సభ్యులు బాలయ్య సేవాకర్తలు, అర్చకులు రవి స్వామి,గిరిస్వామి,చంద్రశేఖర శర్మ,మహేష్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తి దారుల సంస్థ వార్షిక సాధారణ సమావేశం

**విశాలాంధ్ర-యాడికి:** యాడికి మండలంలోని రాయల చెరువు గ్రామంలో రైతు ఉత్పత్తి దారుల సంస్థ వార్షిక సాధారణ సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి నాఫెడ్ సంస్థ ప్రోత్సాహం అందించింది. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు, చిన్న, సన్నకారు రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 10వేల రైతు ఉత్పత్తి సంస్థలు ఏర్పాటు చేస్తుండగా అందులో యాడికి మండలం ఒక భాగంగా ఉండటం సంతోషకరమన్నారు. ఈ సంస్థలు రైతుల పంటలను నేరుగా కొనుగోలు చేసి, మధ్యవర్తుల అవసరం లేకుండా మద్దతు ధర కల్పిస్తున్నాయి. తూకాల్లో పారదర్శకత ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సంస్థలో 1100 రూపాయలు సభ్యత్వం తీసుకున్న రైతులకు టార్పాలిన్, స్ప్రేయర్లు, ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు వంటి వస్తువులు రాయితీ ధరలకు లభిస్తున్నాయి. ఈ సమావేశంలో మండల ఏపీఎం చంద్రశేఖర్,రీజినల్ మేనేజర్ లక్ష్మీనారాయణ,మౌలాలి,సంస్థ బోర్డు సభ్యులు, సీఈఓ సుజాత, సీసీలు సుధాకర్ రావు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ జట్టు ఎంపిక..

**విశాలాంధ్ర - జేఎన్టీయూఏ :** అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఇంటర్ యునివర్సిటీ కబడ్డీ జట్టు పురుషులు, మహిళలు ఎంపిక స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రెటరీ డా.టి నారయణ రెడ్డి నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కే.శ్రీనివాసులు తెలిపారు. అనంతరం స్పోర్ట్స్ సెక్రటరీ మాట్లాడుతూ.. అనంతలక్ష్మి కళాశాలలో మెరికల్లాటి విద్యార్థులను వివిధ రకాల క్రీడల పోటీలకు సంసిద్ధంగా తయారు చేసి కళాశాల ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలపారని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ అనంత రాముడు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు, ప్లేస్మెంట్స్ తో పాటు క్రీడా సామర్థ్యాలను పెంపొందించేందుకు కళాశాలలో అన్ని వసతులు ఏర్పాటు చేసి అంతర్జాతీయ స్థాయిలో క్రీడలకు విద్యార్థులను తయారు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. వైస్ చైర్మన్ ఎం.రమేష్ నాయుడు, ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసులు ,నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డా.ఎం సురేంద్ర నాయుడు, ఫిజికల్ డైరెక్టర్స్ మల్లికార్జున, బి దన లక్ష్మి ఇతర కళాశాలల ఫిజికల్ డైరెక్టర్‌లు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**విశాలాంధ్ర-కణేకల్లు:** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ వినియోగదారులకు మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను గత ప్రభుత్వం లాగా ఎవరి ఫోటోలు వేయకుండా కేవలం ఆంధ్రప్రదేశ్ అధికారిక ముద్రణ మాత్రమే వేసి స్మార్ట్ రేషన్ కార్డులను రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కనేకల్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో తెలుగుదేశం నాయకులు తాసిల్దార్ డిపార్మెంట్ వారు స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమ ఆధ్వర్యంలోనూ రేషన్ కార్డులను అర్హులైన వారి ఇళ్ల దగ్గరకు వారికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బాయ్ నేని నవీన్,హనుమప్ప,వన్నూరు స్వామి, ఎమ్మార్వో డిపార్మెంట్ వారు అందరూ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థికి సన్మానం

**విశాలాంధ్ర-గుంతకల్లు:** స్థానిక ఎస్‌కెఎ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గుంతకల్లు విద్యార్థి హెచ్. మల్లికార్జున సెకండ్ బి.ఎ జాతీయ స్థాయిలో జరిగిన తల్ సైనిక్ క్యాంప్‌ను విజయవంతంగా పూర్తి చేసుకొని రావడం జరిగిందినీ అన్నారు. ఈ సందర్భంగా గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎ.లక్ష్మయ్య మల్లికార్జునను అభినందించి శాలువాలతో పూలమాలతో సత్కరించడం జరిగింది.

## నేడు ఛలో మెడికల్ కాలేజీని జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-ఉరవకొండ:** రాష్ట్రంలో పేద కుటుంబాల విద్యార్థుల వైద్యవిద్య కలను సాకారం చేసేలా గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం పీపీపీ పేరిట ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 19న చలో మెడికల్ కాలేజీ కార్యక్రమాన్ని తలపెట్టినట్టు వైసిపి జిల్లా యువజన, విద్యార్థి విభాగాల రాష్ట్ర నేతలు వెల్లడించారు. గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో 'చలో మెడికల్ కాలేజీ' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, యువజన సంఘం రాష్ట్ర నాయకులు రాజేష్, విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు సాకే పురుషోత్తం మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుగొండలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల వరకు శాంతియత ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు వెలిగొండ దేవా, అనిల్, వినోద్ ,మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర-యాడికి:** మండలంలోని కోనుప్పలపాడు గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా గురువారం పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని గురువారం పశు వైద్యాధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమములో పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో పశువులకు 90 శాతం కచ్చితంగా ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారిత వీర్యం అందుబాటులో ఉందన్నారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో 47 పశువులకు ఉచితంగా వైద్యంతో పాటు పశువులకు కావలసిన ఉచిత మందులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మార్కె రామలక్ష్మమ్మ టిడిపి సీనియర్ నాయకుడు మార్కె రామాంజనేయులు, ఏడీలు డాక్టర్ ఖదిర్ భాష తాడిపత్రి, డాక్టర్ జి పద్మనాభం శింగనమల, వైద్యులు జె శ్రీకాంత్, ఎం సుబ్బారెడ్డి, ఎం విజయలక్ష్మి, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ఆర్టీసీ లక్ష్యం

**విశాలాంధ్ర-ఉరవకొండ:** ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ఆర్టీసీ లక్ష్యంగా పనిచేస్తుందని సంస్థ ఎండి ద్వారకా తిరుమలరావు తెలిపారు. గురువారం సాయంత్రం ఉరవకొండ ఆర్టిసి డిపోను, బస్టాండ్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన శ్రీ శక్తి పథకం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతుందన్నారు. ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కొత్త బస్సులు ఏర్పాటుతో పాటు బస్టాండ్‌లు, ఆర్టీసీ కాంప్లెక్స్‌లను ఆధునీకరిస్తున్నామని ప్రకటించారు. అనంతరం ఆయన బస్టాండ్లో ప్రయాణికులను కలిసి వారికున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సంస్థ చైర్మన్ పూల నాగరాజు, డిఎం హంపన్న ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహార భద్రతపై అవగాహన

**విశాలాంధ్ర-తాడిపత్రి:** పట్టణంలోని రాయచూర్ వీధి అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషకాహార భద్రతపై మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ రామలక్ష్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళల భద్రత, ఆరోగ్యమైన మహిళ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. కావున మహిళలు అంగన్వాడి కేంద్రాలలో పంపిణీ చేసే గుడ్లు, చిక్కీలు, రాగి పిండి తదితర ఆహారంను గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, మహిళా పోలీస్, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## కుక్కల బెడద అరికట్టాలి

**విశాలాంధ్ర-గుంతకల్లు:** పట్టణంలో నీ భాగ్యనగర్‌లో కుక్కల బెడద అరికట్టాలని కాలనీవాసులు గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ నిన్న చిన్నారులపై కుక్కల దాడిలో గాయపడ్డారని పిల్లలను బయటకు పంపాలంటేనే భయాందోళనకు గురవుతున్నామని అన్నారు. కౌన్సిలర్ జెసిబి చాంద్ బాషా మాట్లాడుతూ కౌన్సిల్ మీటింగ్‌లో పట్టణంలో కుక్కల బెడద ఎక్కువ ఉందని మున్సిపల్ కౌన్సిలర్లు కమిషనర్ దృష్టికి పలుమార్లు తీసుకుపోయిన కూడా చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడద అరికట్టాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు జింకల రామాంజనేయులు, కాలనీ మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

## ఆలూరు సాంబశివరెడ్డికి అత్యున్నత పదవి

**విశాలాంధ్ర-శింగనమల:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీస్టేట్ అడ్మిన్ హెడ్‌గా ఆలూరు సాంబశివరెడ్డికి పదవి వచ్చిన శుభసందర్భంగా శింగనమల మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం సంబరాలు చేసుకున్నారు. వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు వైఎస్ ఆర్ సి పి స్టేట్ అడ్మిన్ హెడ్‌గా ఆలూరు సాంబశివరెడ్డిని పార్టీ అధినేత వైఎస్ జగన్ నియమించిన సందర్భంగా సాంబశివారెడ్డి అభిమానులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి బాణా సంచారం కాల్చి సంబరాలు చేసుకున్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తున్న సాంబశివరెడ్డి మరెన్నో అత్యున్నత పదవులు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వెల్ఫేర్ సంస్థ ఇంచార్జిగా సాయిప్రసాద్

**విశాలాంధ్ర - నార్పల :** ఎన్టీఆర్ వెల్ఫేర్ సంస్థ వ్యవస్థాపకులు సాయిరూప్ ఆధ్వర్యంలో శింగనమల ఇంచార్జిగా సాయిప్రసాద్ పేరును గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఒకసారి మాట ఇస్తే తప్పకుండా అమలు చేసే వ్యక్తి కాబట్టి తాము కూడా మాట తప్పకుండా సేవా కార్యక్రమాలు చేపడతాం. రా ఎన్టీఆర్ బృంద సభ్యులు అనాథ శరణాలయాలు, రోడ్డు పక్కన ఉన్న పేదలు, వృద్ధాశ్రమాలు, అంధుల పాఠశాలలు, నిజంగా అవసరంలో ఉన్న పిల్లలకు అల్పాహారం, భోజనం, కిరాణా సామాగ్రి, పండ్లు అందించడం జరుగుతుందన్నారు. రా..ఎన్టీఆర్' రాజకీయాలకు అతీతంగా పనిచేస్తోందని, అభిమానులు సేవా కార్యక్రమంలో ఎప్పుడూ ముందు ఉంటారు. రా ఎన్టీఆర్ కేవలం సేవా కార్యక్రమాలు చేయడానికి ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మిక తనిఖీ

**విశాలాంధ్ర-గుత్తి:** ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంను గురువారం ఆర్టిసి ఎండి ద్వారక తిరుమల రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు,సిబ్బంది, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఎంకే చౌదరి, ఆస్పత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, రాయలసీమ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులతో ముఖాముఖి నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్‌లో పైకప్పు పెచ్చు ఊడిపడి ప్రయాణికులు గాయాల పాలవుతున్నారని స్థానికులు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుందని నూతన ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించాలని అలాగే గుత్తి బస్టాండుకు బస్ సర్వీస్‌లు పెంచాలని కోరుతూ టీడీపీ పట్టణ అధ్యక్షులు ఎంకే చౌదరి, ఆస్పత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, సిపిఐ నాయకులు రాందాస్, రాజు,గుత్తి కోట సంరక్షణ సమితి విజయభాస్కర్ ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ..త్వరలో అన్ని హంగులతో నూతన ఆర్టీసీ బస్టాండ్ ను నిర్మిస్తామని, ఆర్టీసీ డిపోను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, ఆర్టీసీ సర్వీసులను పెంచుతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నూతనంగా ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. అనంతరం ఆర్టీసీ రాయలసీమ జోనల్ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ గుత్తికి ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు రావడం సంతోషకరమని గుత్తి ఆర్టీసీ బస్టాండును నూతనంగా తీర్చిదిద్దాలని కోరామని అందుకు వారు హామీ ఇవ్వడం జరిగిందని ఆర్టీసీని అభివృద్ధి పతంలో నడపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కూటమి నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఏపీఐఐసీ కార్పొరేషన్ డైరెక్టర్ రామక్రిష్ణకు సన్మానం

**విశాలాంధ్ర - అగళి :** రాష్ట్ర ఏపీఐఐసీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన రామకృష్ణకి అగలి మండల టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం నిబద్ధతతో క్రియాశీలకంగా ప్రజల్లో ఉంటూ పార్టీ ఆదేశించిన కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ కోసం కష్టపడిన తీరును గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ నియోజకవర్గ శాసనసభ్యులు టీటీడీ బోర్డు మెంబర్ ఎం ఎస్ రాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సహకారంతో రామకృష్ణని ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్( ఏపీఐఐసీ) డైరెక్టర్ గా నియమించినందున వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అగలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోళ్ళ మండల కన్వీనర్ ఈరన్న, రొల్ల మండల సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి రొల్ల మండల సీనియర్ తెలుగుదేశం నాయకుడు ఆనంద్, డీలర్ రాజు అగలి మండల మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాజన్న మండల నాయకులు కరియన్న ఎటిఎం కరియన్న హెచ్ పి గ్యాస్ రేషన్ షాప్ డీలర్ బసవరాజుగౌడ్ మండల దళిత నాయకుడు డీలర్ చిగనాగప్ప రామాపురం డీలర్ శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.